ముంపులో వరి పొలాలు

ప్రజాశక్తి - సీతానగరం

గడిచిన రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని నల్లగొండ, రఘుదేవపురం గ్రామాల్లో వందలాది ఎకరాల వరిపొలాలు నీట మునిగాయి. ఎగువ ప్రాంతాల నుంచి కొండ గోదావరి ప్రవాహం ఒక్కసారిగా పెరగడంతో దాదాపు 100 ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి దుబ్బు ఏర్పడే సమయంలో పొలాలు ముంపునకు గురకావడంతో కుళ్లిపోతాయని వారు ఆవేదనవ్యక్తం చేశారు. తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఉగ్ర గోదావరి

- కాటన్ బ్యారేజీ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక
- సముద్రంలోకి 12,26,669 లక్షల క్యూసెక్కుల విడుదల
- భయం గుప్పిట్లో లంక గ్రామాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గోదావరి ఉగ్రరూపం దాల్చింది. భద్రాచలం వద్ద మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరువగా ఉండగా, ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద రెండో ప్రమాద హెచ్చరిక స్థాయికి చేరింది. కాటన్ బ్యారేజీ నుంచి దిగువకు 12.26 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో లంక గ్రామాల్లోకి వరద నీరు ప్రవేశించింది. వరద ఇంకా పెరిగే అవకాశం ఉందనే అధికారులు హెచ్చరికలతో లంక గ్రామాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు.

ప్రస్తుతం భద్రాచలం వద్ద 52.0 అడుగుల నీటి మట్టం నమోదైంది. కాటన్ బ్యారేజీ వద్ద 13.40 అడుగులకు చేరింది. బ్యారేజీ నుంచి 12,26,669 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాల్వలకు 3300క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.60 మీటర్లు నీటి మట్టం ఉంది. భద్రాచలం వద్ద ఈ రాత్రికి మూడో ప్రమాద హెచ్చరిక స్థాయికి ప్రవాహం ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎగువ నుంచి వస్తున్న వరద ఉధృతికి అల్లూరి సీతారామరాజు జిల్లా, తూర్పుగోదావరి, కోనసీమలలోని నదీ పరివాహక ప్రాంతాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గంట గంటకూ ప్రవాహం పెరగటంతో వారంతా ఆందోళన చెందుతున్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో గోదావరి వరద నీరు పోటెత్తుతుంది. ఇప్పటికే పి.గన్నవరం, అయినవిల్లి, అల్లవరంలోని లంకగ్రామాల్లో కాజ్‌వేలు నీట మునిగాయి. దీంతో అక్కడ రాకపోకలు నిలిచిపోయాయి. ప్రజలు పడవలపై ప్రయాణాలు సాగిస్తున్నారు. పి.గన్నవరం మండలం చాకలపాలెం కనకాయి లంక కాజ్‌వే నీట మునిగింది. నెల రోజుల క్రితం గంటిపెదపూడిలో గోదావరిలో వేసిన తాత్కాలిక రహదారి తెగిపోవడంతో జి.పెదపూడి లంక, బూరుగులంక, అరిగిల వారి పాలెం, ఊడిమూడి లంక ప్రజలు పడవలపైనే ప్రయాణం సాగిస్తున్నారు. విద్యార్థులు సైతం పడవలపైనే రాకపోకలు సాగిస్తున్నారు. మామిడికుదురు మండలం అప్పనపల్లి , బి.దొడ్డవరం , పెదపట్నం లంక ,అయినవిల్లి మండలం వీరవెల్లిపాలెం, మూలపాలెం, కొందుకుదురు, అయినవిల్లిలంక, పల్లపులంక, శానపల్లి లంక, అద్దంకి వారిలంక, పి.గన్నవరం మండలం శివాయలంక, గంటిపెదపూడి లంక, అరిగెల వారిలంక, ఊడిమూడిలంక, బూరుగులంక, పెదపట్నం తదితర లంక గ్రామాలకు ప్రమాదం పొంచి ఉంది. తూర్పు గోదావరి జిల్లాలో బ్రిడ్జి లంక, ఎదుర్లమ్మ లంక, కేతావారి లంక గ్రామాల నుంచి 300 మందిని పునరావాస కేంద్రాలకు తరలించారు. పునరావాస కేంద్రంలో అత్యవసర మందులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు.

ధవళేశ్వరం వద్ద గోదావరి ప్రవాహం

పంటు ప్రయాణం నిలిపివేత

అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి రేవు, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మధ్యగల గోదావరి పంటు ప్రయాణాలను గోదావరి ఉధృతి కారణంగా అధికారులు గురువారం నుంచి నిలిపివేశారు. సఖినేటిపల్లి రేవు వద్ద గురువారం ఉదయం నుంచి గోదావరి ఉధృతంగా ప్రవహిస్తుంది. ప్రయాణికుల భద్రత దృష్ట్యా పంటు రాకపోకలను నిలిపివేశారు. ఇప్పటికే చించినాడ వారిధి మరమ్మతుల కారణంగా నిలిపివేయడంతో, ప్రత్యమ్నయ మార్గం సఖినేటిపల్లిరేవుపై ఆధారపడ్డ వాహనదారులకు ఈ నిర్ణయంతో ఎటువైపు ప్రయాణం చేయాలో తెలియక తలలు పట్టుకొంటున్నారు. సఖినేటిపల్లి, మలికిపురం, రాజోలు, మామిడికుదురుపాటు అమలాపురం డివిజన్ ప్రజలంతా అంతా పశ్చిమ గోదావరి జిల్లా, విజయవాడ హైదరాబాద్, చెన్నై బెంగళూరు తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులంతా చించినాడ వారధి లేదా పంటు దాటడం ద్వారా ప్రయాణిస్తుం టారు. ఈ నిర్ణయాలతో అన్ని రకాల వాహనదారులు అంతా రావులపాలెం వద్ద సిద్ధాంతం వారిధి మీదుగా జాతీయ రహదారి పైనుంచి చుట్టూ తిరిగి ప్రయాణించాల్సిన పరిస్థితి వచ్చింది. దీని వల్ల సుమారు 40 కిలోమీటర్ల మేర ప్రయాణం సాగించాల్సి ఉంటుంది.

అయినవిల్లిలో నీట మునిగిన కాజ్‌వే

కనకాయిలంకలో పడవ ప్రయాణం

నీట మునిగిన ఇటుక బట్టీ

భూగర్భ జలాల పెంపునకు చర్యలు

కలెక్టర్ ప్రశాంతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భూగర్భ జలాల పెంపునకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను ఆదేశించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్షించారు. బొమ్మూరు కలెక్టరేట్ నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఇతర అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ప్రీ-మాన్సూన్ భూగర్భ జల స్థాయి 8 మీటర్ల కంటే ఎక్కువ లోతులో ఉన్న గ్రామాల్లో భూగర్భ జలాలు రీచార్జ్ అయ్యేలా ఉపాధి హామీ పథకం కింద ప్రత్యేక పనులు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో సుమారు 80 గ్రామాల్లో భూగర్భ జలాలు నిర్ధారత స్థాయిలో కంటే ఎక్కువ లోతులో ఉన్నట్లు భూగర్భ జలాల విభాగం సర్వేలో తేలిందని తెలిపారు. ఈ గ్రామాల్లో చెరువుల పునరుద్ధరణ, చెక్‌డ్యామ్‌లు, పెర్కొలేషన్ ట్యాంకులు, రీఛార్జ్ పిట్‌లు వంటి వాటర్ కన్జర్వేషన్ పనులు చేపట్టి జలాల పునరుద్ధరణకు కృషి చేయాలని సూచించారు. సెప్టెంబర్ 1 నాటికి జిల్లాలో ఎంత మేరకు నీరు నిల్వలో ఉందో, ఎంత మేరకు కన్జర్వేషన్ పనులు జరిగాయో వివరాలతో "వాటర్ బులెటిన్" సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాల్సి ఉందన్నారు. గ్రామ కంఠాల్లో ఇళ్లకు, ఖాళీ స్థలాలకు యాజమాన్య హక్కులు కల్పించేందుకు చేపట్టిన 'స్వమిత్వ సర్వే'ను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో రెండో దశలో 102 గ్రామాల్లో రీ-సర్వే జరగాల్సి ఉండగా ఇప్పటి వరకు 65 గ్రామాల్లో పూర్తయిందని, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆమె సూచించారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పిపి. ఎపిపి, జిపి, స్పెషల్ కౌన్సిల్ వంటి కీలక న్యాయ పదవులను భర్తీ చేసేందుకు జిల్లా జడ్జి ప్రతిపాదించిన ప్యానెల్‌లను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆదేశించారు. ఈ నియామకాలతో ప్రభుత్వ తరపున న్యాయ వ్యవహారాల నిర్వహణ వేగవంతం అవుతుందని, ప్రజలకు త్వరిత న్యాయం లభిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.చిన్నరాముడు, డిఆర్‌ఒ టి.సీతారామమూర్తి, ఎస్‌డిసి ఎస్.భాస్కర్ రెడ్డి, సిపిఒ ఎల్.అప్పాలకొండ, డివిజనల్ అభివృద్ధి అధికారులు పి.వీణాదేవి, ఎ.స్లీవారెడ్డి, సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ బి.లక్ష్మీ నారాయణ, జిల్లా గ్రామపంచాయతీ అధికారి వి.శాంతమణి, డిఐ పిఆర్‌ఒ కె.లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

'ఉల్లాస్'పై సమీక్షా సమావేశం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలో నిరక్షరాస్యతను నిర్మూలించే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన 'ఉల్లాస్' కార్యక్రమంపై మండల స్థాయి సమావేశం గురువారం నిర్వహించారు. ఎంపిడిఒ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో ఎంపిడిఒ భారతి పాల్గొని మాట్లాడారు. నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడానికి అవసరమైన కార్యాచరణపై చర్చించారు. 15 నుంచి 59 ఏళ్ల మధ్య వయస్సు గల చదువురాని వారిని గుర్తించామన్నారు. ప్రతి 10 మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్‌ను కేటాయిస్తామన్నారు. వాలంటీర్లను గుర్తించి, నిరక్షరాస్యులను మ్యాప్ చేసుకునే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. సీతానగరం మండలం పరిధిలో మొత్తం 3,400 మందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలిపారు. నిరక్షరాస్యత నిర్మూలన కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. మిర్తిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జ్ హెచ్‌ఎం జెఎస్‌ఎస్.శ్రీనివాసరావు, వెలుగు ఎపిఎం జిలానీ, సిసిలు, ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్లు,కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

కదం తొక్కిన అంగన్‌వాడీలు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లా వ్యాప్తంగా గురువారం అంగన్‌వాడీలు బ్లాక్ డేను పాటించారు. ఇందులో భాగంగా తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించారు. పలుచోట్ల నిరసనప్రదర్శనలు, మానవహారాలు చేపట్టి నిరసన తెలిపారు. ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని, కనీస వేతనం ఇవ్వాలని, అదనపు భారాలు తగ్గించాలని నినదించారు.

రాజమహేంద్రవరం వై.జంక్షన్ వద్ద అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ రాజమండ్రి ప్రాజెక్ట్ నాయకులు శారద మాట్లాడారు. కేంద్రం 2014 నుంచి, రాష్ట్ర ప్రభుత్వం 2019 నుంచి వేతనాలు పెంచలేదన్నారు. 42 రోజులు సమ్మె కాలంలో చేసిన ఒప్పందాలను సైతం నేటికీ అమలు చేయలేదన్నారు. పెరిగిన ధరలకనుగునంగా వేతనాలు పెంచాలని, ఫేస్ యాప్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలకు 5జి స్మార్ట్‌ఫోన్లు అందించాలన్నారు. మినీవర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ జిఒ ఇవ్వాలన్నారు. యాప్‌లన్నీ కలిపి ఒకే యాప్‌గా ఇవ్వాలన్నారు. ప్రధాన మంత్రి మాతృ వందనం పథకం నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.పవన్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు రామలక్ష్మి, సునీత, మున్ని, మరియా తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు బస్టాండ్ వద్ద నల్ల చీరలు ధరించి అంగన్‌వాడీలు ధర్నా నిర్వహించారు. ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దు చేయాలని, వేతనాలు పెంచాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని నినదించారు. ఈ కార్యక్రమంలో పి.విజయకుమారి, జి.గంగావతి, ఎ.రమాదేవి, పుష్పలత పాల్గొన్నారు.

దేవరపల్లి : లబ్ధిదారులకు నష్టదాయకంగా ఉన్న ఎఫ్‌ఆర్‌సి యాప్‌ను రద్దు చేయాలని సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్ డిమాండ్ చేశారు దేవరపల్లి బస్టాండ్ వద్ద అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి భగత్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ నాయకులు టిపి.లక్ష్మి, ఇ.పద్మకామేశ్వరి, కె.కుమారి, కె.పోచమ్మ, యు.మంగతాయారు, కె.దేవిసావిత్రి, రైతు సంఘం నాయకులు యు.కృష్ణారావు, నాయకులు జట్టు అనిల్‌కుమార్, కె.రత్నాజీ పాల్గొన్నారు.

కడియం : అంగన్‌వాడీల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎపి అంగన్‌వాడీ హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.బేబీరాణి డిమాండ్ చేశారు.కడియం దేవి చౌక్ సెంటర్లో అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. వేతనాలు పెంచాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ రద్దుచేయాలని, మినీ వర్కర్లను మెయిన్ వర్కర్లుగా మార్చుతూ జిఒ ఇవ్వాలని, సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాజానగరం ప్రాజెక్టు కార్యదర్శి వై.సుజాత, కె.ఏడుకొండలు, డి.వెంకటలక్ష్మి, పి. సుజాత, డి.చంటి పాల్గొన్నారు.

ఉండ్రాజవరం : ఎఫ్‌ఆర్‌ఎస్‌ను రద్దుచేయాలంటూ అంగన్‌వాడీలు తాడిపర్రులో మానవహారం నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ పెరవలి ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు జువ్వల రాంబాబు హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.రంగనాయకి, కె.లక్ష్మి, గిరిజ, రామలక్ష్మి, లక్ష్మీకుమారి పాల్గొన్నారు.

గోకవరం సమస్యలు పరిష్క రించాలంటూ అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి నిరసన తెలిపారు. అనంతరం ర్యాలీగా వెళ్లి దేవి చౌక వద్ద మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

తాళ్లపూడి : కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను తక్షణం అమలు చేయాలని అంగన్వాడీల జిల్లా సంఘం అధ్యక్షురాలు సిహెచ్ మాణిక్యాంబ అన్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీలు బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించి నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం సుందరబాబు, జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వల్లేపల్లి నరసింహమూర్తి హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.రమణ, జ్యోతి, సోమేశ్వరి ఆర్.జ్యోతి, పి.భాస్కరం, ఆర్.బేబి పాల్గొన్నారు.

గోపాలపురం : స్థానిక చెక్‌పోస్టు సెంటర్లో అంగన్‌వాడీలు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ముఖ హాజరును రద్దు చేయాలని, గ్రాడ్యూటీ జిఒను మార్చాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని నల్ల చీరలు ధరించి నిరసన తెలిపారు. జెఎసి చైర్మన్ జోడాల వెంకట్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెరవలి : పెరవలి ప్రాజెక్టు గౌరవాధ్యక్షులు జువ్వల రాంబాబు ఆధ్వర్యంలో అంగన్‌వాడీలు జాతీయ రహదారిపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ నాయకులు కె.కృష్ణవేణి, బి.నాగవేణి, రామలక్ష్మి, విశాలి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

నల్లజర్ల సెంటర్‌లో అంగన్‌వాడీలు నిరసన తెలిపారు. తొలుత సమస్యలపై తహశీల్దార్‌కు వినతిపత్రం అదించారు. నల్లజర్ల సెంటర్ వారకూ ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రకాంత, విమల భాయి, టి.దేవి, నాగమణి ఝాన్సీ, రామలక్ష్మి, రమ్య పాల్గొన్నారు.

సీతానగరం : తహశీల్దార్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీలు ధర్నా చేశారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కొవ్వూరు : వేతనాలు పెంచాలని, ఎఫ్‌ఆర్‌ఎస్ యాప్ రద్దు చేయాలని సంక్షేమ పథకాల అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గురువారం బస్టాండ్ సెంటర్లో అంగన్‌వాడీలు నల్ల చీరలు ధరించి మానహారం చేపట్టారు. కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్.పుష్ప మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.బ్రహ్మమ్మ, వి.వసంత, సిహెచ్.భవాని పాల్గొన్నారు.

రాజానగరం : ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం నుంచి అంగన్‌వాడీలు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బివిఎన్ పూర్ణిమరాజు మద్దతుగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎం.మార్తమ్మ, పి.సుబ్బలక్ష్మి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కడియంలో అంగన్‌వాడీల మానవహారం

రాజమహేంద్రవరంలో...

రాజానగరంలో...

తాళ్లపూడిలో...

కార్టూ'నిజం'



రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలి

టిడిపి నేత పెండ్యాల అచ్చిబాబు

కొవ్వూరు ఎఎంసి చైర్మన్‌గా నాదెండ్ల శ్రీరామ్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి -కొవ్వూరు

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ రైతు శ్రేయస్సే లక్ష్యంగా పనిచేయాలని ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి నేత పెండ్యాల అచ్చిబాబు అన్నారు. కొవ్వూరు పట్టణంలో పరిమి రామారాయుడు రత్తమ్మ కళ్యాణ మండపంలో గురువారం కొవ్వూరు ఎఎంసి నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు. నూతన చైర్మన్‌గా చాగల్లుకు చెందిన యువనేత నాదెళ్ల శ్రీరామ్‌చౌదరి, ఇతర కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు.

ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందనడానికి యువనాయకుడు శ్రీరామ్‌చౌదరికి ఎఎంసి చైర్మన్ పదవి దక్కడమే నిదర్శనమన్నారు. భవిష్యత్తులో ఎఎంసికి నూతన భవనాలు, గొడౌన్లు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నా రు. ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ చిన్న వయసులోనే ఎఎంసి చైర్మన్‌గా పదవీ బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్‌చౌదరి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. తణుకు ఎంఎల్‌ఎ ఆరమిల్లి రాధాకృష్ణ, నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయుడుచౌదరి తదితరులు మాట్లాడారు. చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీరామ్ చౌదరిని పూలమాలతో ఘనంగా సత్కరించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ సోర్పనేని చిన్ని మాజీ ఎఎంసి చైర్మన్ ఆళ్ల హరిబాబు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ మద్దిపట్ల శివరామకృష్ణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు దాయన రామకృష్ణ, బిజెపి జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న శ్రీరామ్ తదితరులు

రూ.1కే బిఎస్‌ఎన్‌ఎల్ సిమ్ కార్డు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

కేవలం ఒక్క రూపాయికే సిమ్ కార్డు అందించి, మొదటి నెలలో 30 రోజుల అన్ లిమిటెడ్ కాల్స్, రోజుకు 100 ఎస్‌ఎంఎస్‌లతో పాటు రోజుకు 2 జీబీ డేటా ఉచితంగా ఇస్తున్నట్లు బిఎస్‌ఎన్‌ఎల్ ఏరియా ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పలివెల రాజు తెలిపారు. ఈ సరికొత్త ఫ్రీడమ్ ప్లాన్ ఈ నెలాఖరు వరకే ఉంటుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద గల నన్నయ్య సంచార భవనం 2వ అంతస్తులోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఉదయం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్రీక్వెన్సీ పెంచుతున్నామని, తక్కువ రీఛార్జి ప్లాన్స్‌తో మెరుగైన సేవలు అందించడానికి బిఎస్‌ఎన్‌ఎల్ కృషి చేస్తోందని తెలిపారు. 30 రోజులకు రూ.199, 180 రోజులకు రూ.897, 365 రోజులకు రూ.1999, 395 రోజులకు రూ.2399 ప్లాన్స్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రూ.400కే ఇంటర్నెట్, 444 ఛానల్స్, 9ఒటిటిలు అందిస్తున్నామన్నారు. ఎస్‌టివి ప్లాన్స్ , డేటా ప్లాన్స్ తక్కువ రిఛార్జికే అందిస్తున్నామన్నారు. ఏజన్సీలో కూడా టవర్స్ అదనంగా పెట్టి ఫ్రీక్వెన్సీ పెంచామని ఆయన తెలిపారు. సిగ్నల్ సమస్య రాకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ సమావేశంలో డిజిఎంలు సత్యానారాయణ, శైలజ, ఎజిఎంలు భమిడి శ్రీనివాస్, శారద, జయశ్రీ, విజయభాస్కరరెడ్డి, రవీందరబాబు, డిఇలు పాల్గొన్నారు.

2వ విడత స్వమిత్వ సర్వే ప్రారంభం

ప్రజాశక్తి - గోపాలపురం

సర్వేను పరిశీలిస్తున్న కార్యదర్శి ఫాతిమా

మండలంలో 2వ విడత స్వమిత్వ సర్వే ప్రారంభమైంది. గురువారం భీమోలు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి షేక్ ఫాతిమా ఆధ్వర్యంలో సచి వాలయం సిబ్బంది సర్వే నిర్వహించారు. కార్యదర్శి ఫాతిమా మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గ్రామ కంఠాల్లో ఇల్లు, ఖాళీ స్థలాలపై ప్రజలకు యాజమాన్య హక్కులు కల్పించే ఉద్దేశంతో ఈ సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలో 2వ విడత సర్వే ప్రక్రియను మొదలు పెట్టామన్నారు. పంచాయతీలో భూవివాదాలు సరిహద్దు సమస్యలు పరిష్కరించి యజమానులకు ఆస్తి హక్కు పత్రాలు అందిస్తామన్నారు. ఈ ఏడాది నవంబర్ 31 నాటికి సర్వే పూర్తి చేసేలే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. సర్వే పూర్తయిన తర్వాత గ్రామసభ నిర్వహించి ప్రజల అభ్యంతరాలు తెలుసుకొని వాటిని నివతం చేస్తామని తెలిపారు.

చాగల్లు : మండలంలో జరుగుతున్న స్వమిత్వ సర్వేను డిప్యూటీ ఎంపిడిఒ ఆర్.శ్రావణ్‌కుమార గురువారం పరిశీలించారు. చాగల్లు, ఊనగట్ల, ఎస్.ముప్పవరం, మల్లవరం, చంద్రవరం, గౌరిపల్లి, చిక్కాల, కలవలపల్లి గ్రామ పంచాయతీల్లో ఈ సర్వేలు జరుగుతున్నాయి. మల్లవరంలో జరుగుతున్న సర్వేను ఆయన పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామంలో శానిటేషన్‌పై ప్రజలను అడిగి ఆరా తీశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి కమలావతి, సుప్రజ, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, సిబ్బంది ఉన్నారు.

నేరాలు ఘోరాలు

చోరీ కేసుల్లో నిందితుడు అరెస్ట్

ప్రజాశక్తి-కాకినాడ

అన్నవరం సత్యనారాయణ స్వామి కొండపై గత నెల 27న కారు డిక్కీ నుంచి బంగారు ఆభరణాలు చోరీ కేసులో నిందితుని పోలీసులు అరెస్టు చేసి భారీగా చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. అల్లవరం మండలం మొగలమూరుకు చెందిన చింతా గణేష్‌ను అరెస్ట్ చేసి వివిధ కేసుల్లో చోరీ చేసిన రూ.93,99,965 విలువైన 989.44 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నట్టు ఎస్‌పి జి.బిందుమాధవ్ తెలిపారు. జిల్లా పోలీసు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. నిందితుడు గణేష్ డబ్బు సంపాదన కోసం పుణ్య క్షేత్రాలు, సముద్ర తీర ప్రాంతాల్లో నిలిపిన కార్ల నుంచి బంగారు ఆభరణాలు దోచుకుంటాడని, ఇతనిపై పలు పోలీసు స్టేషన్ల పరిధిలో కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం డిఎస్‌పి శ్రీహరిరాజు, ఎస్‌బి డిఎస్‌పి కెవి.సత్యనారాయణ, సిఐ బి.సూర్య అప్పారావు, ఎస్‌ఐలు శ్రీహరి బాబు, ప్రసాద్ పాల్గొన్నారు.

బాణ సంచా స్వాధీనం

ప్రజాశక్తి - చాగల్లు

ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న రూ.20వేల విలువ చేసే బాణసంచాను స్వాధీనం చేసుకున్నామని ఎస్‌ఐ కె.నరేంద్ర తెలిపారు. చాగల్లు గ్రామ శివారులో బుధవారం నిర్వహించిన తనిఖీల్లో వీటిని పట్టుకున్నామన్నారు. ఈ ఘటనకు సంబంధించి ముగ్గురిపై కేసు నమోదు చేశామన్నారు.

పేకాడుతున్న 8 మంది అరెస్టు

ప్రజాశక్తి - చాగల్లు

చాగల్లు మండలం మీనానగరం గ్రామ శివారులో బుధవారం రాత్రి దాడులు చేసి పేకాడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేశామని ఎస్‌ఐ కె.నరేంద్ర తెలిపారు. వారి నుంచి రూ.3,970 నగదు, పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామనిత ఎలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

స్కూల్ బస్సు డ్రైవర్‌పై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు

ప్రజాశక్తి-కడియం

మద్యం తాగి స్కూల్ బస్సు నడుపుతున్న వ్యక్తిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసు నమోదు చేసినట్లు కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు తెలిపారు. మాధవరాయుడు పాలెం పంచాయతీ గుబ్బల వారి పాలెం గ్రామం మలుపు వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహించారు. హుకుంపేట జాతీయ రహదారి నందు గల ఒక ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ మద్యం తాగినట్లు గుర్తించారు. వెంటనే అతన్ని అదుపులోకి తీసుకున్నారు. మరో డ్రైవర్‌తో విద్యార్థులను ఇళ్లకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని, ఈ విషయాన్ని పాఠశాలల యాజమాన్యానికి తెలిపామని సిఐ వెంకటేశ్వరరావు తెలిపారు.

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లి గ్రామం పల్లంట్ల రోడ్డులోని పేకాట శిబిరంపై పోలీసులు దాడులు చేసి పేకాడుతున్న 8 మంది అరెస్టు చేశామని ఎస్‌ఐ ఐ.సుబ్రహ్మణ్యం తెలిపారు. పల్లంట్ల రోడ్ లోని పోలవరం కాలువ గట్టు శివారు పొదల్లో ఆడుతుండగా దాడి చేసి పట్టుకున్నామన్నారు. వారి నుంచి రూ.15,420 నగదును స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీరంతా దేవరపల్లికి చెందిన వారేనని తెలిపారు.

అదృశ్యమైన మహిళ ఆచూకీ లభ్యం

ప్రజాశక్తి-గండేపల్లి

అదృశ్యమైన గండేపల్లి గ్రామానికి చెందిన యువతి ఆచూకీని పోలీసులు కనుగొన్నారు. ఆమె అదృశ్యంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సాంకేతిక పరిజ్ఞానంతో జగ్గంపేట సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్, ఎస్‌ఐ యువి.శివ నాగబాబు ప్రత్యేక టీములు ఏర్పాటు చేశారు. ఆ యువతిని హైదరాబాద్ దిల్‌షుక్‌నగర్‌లో కనుగొని గండేపల్లికి తరలించినట్లు సిఐ శ్రీనివాస్ తెలిపారు.

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

కొత్తపల్లికి చెందిన యువకుడు గురువారం గొలగంట నూతిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.. కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్న ఇనుమర్తి మహేష్ (25) కొత్తపల్లిలో ఉన్న గొల్లగుంట మంచిరు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొంతకాలం ఉప్పాడలోని వస్త్ర దుకాణంలో పని చేస్తూ జీవనం సాగిస్తుండేవాడు. అనారోగ్యం కారణంగా ఉద్యోగం మానేశాడు. వైద్యానికి అధిక సొమ్ములు వెచించలేక మనస్తాపంతో మహేష్ ఆత్మహత్యకు పాల్పడడంపై స్థానికులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నేరుగా విలపించారు.

ఏటిలో మత్స్యకారుడు గల్లంతు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

కోనపాపేటకు చెందిన మత్స్యకారుడు ఎర్రిపల్లి నూకరాజు ఏటిలో చేపల వేటకు వెళ్లి గల్లంతయ్యాడు. పారతిప్పలో నీరు పారే ఏటిలో వేటాడేందుకు వెళ్లిన నూకరాజు గల్లంతయినట్లు స్థానికులు తెలిపారు. గడిచిన నాలుగు రోజుల కిందట చేపల వేట కోసమని పారతిప్ప వెళ్లేడని వరదల నేపథ్యంలో అధికంగా ప్రవహిస్తున్న నదిలో వేట సాగిస్తుండగా బోటు వలతోపాటు నూకరాజు గల్లంతైనట్టు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

ఇవిఎంల గొడౌన్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని ఎఫ్‌సిఐ గొడౌన్‌లో ఏర్పాటు చేసిన ఇవిఎంల స్ట్రాంగ్ రూమ్‌ను కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ప్రతి నెలా ఇవిఎంల గొడౌన్లను తనిఖీ చేస్తున్నామన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా ఇవిఎంల యూనిట్లను స్ట్రాంగ్ రూమ్‌లలో ఉంచామన్నారు. సిసి కెమెరాల పర్యవేక్షణలో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఆమె వెంట ఆర్‌డిఒ కృష్ణనాయక్, తహశీల్దార్, రెవెన్యూ పోలీసు సిబ్బంది ఉన్నారు.

రామకృష్ణ సోదరులకు ఎంఎల్‌ఎ పరామర్శ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

టిడిపి మండల అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, సతీష్‌లను గురువారం తణుకు ఎంఎల్‌ఎ ఆరిమిల్లి రాధాకృష్ణ పరామర్శించారు. ఇటీవల రామకష్ణ సోదరుడు రామారావు అనారోగ్యంతో మృతి చెందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో ఎంఎల్‌ఎ పరామర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని ప్రకటించారు. ఆయన వెంట టిడిపి రాజమండ్రి పార్లమెంట్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ బొడ్డు రామాంజనేయులు, నిడదవోలు నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు అబ్బిశెట్టి సత్తిరాజు, నాయకులు వి.ప్రసాద్, పి.వెంకటేశ్వర రాజు, భోగవల్లి బాపయ్య తదితరులున్నారు.

హోమియో వైద్యశాలలో కలెక్టర్ తనిఖీలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

ఆల్కట్ గార్డెన్స్ లోని నగరపాలక సంస్థ హోమియో వైద్యశాలను కలెక్టర్ పి.ప్రశాంతి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఒపి సేవలు, మందుల నిల్వలు, అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు ప్రతీ రోజు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఆరోగ్య కేంద్రం ఆవరణ శుభ్రంగా ఉండేలా చూడాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు, వాతావరణ మార్పులు, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అవసరమైన మందులు, వ్యాధి నిర్ధారణ కిట్లు ఆసుపత్రిలో సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఆలయ ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

కాజులూరు : కుయ్యేరులోని రుక్మిణీ సత్యభామ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో ఆలయ ధర్మకర్త మండలి ప్రమాణస్వీకార స్వీకారోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ధర్మకర్తల మండలి అధ్యక్షులుగా పోలిశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షునిగా గుండారపు శ్రీనివాసరావు, సభ్యులుగా నందికోళ్ల వెంకటేశ్వరరావు, పిల్లి సుబ్రహ్మణ్యం, వెలిగారపు రత్నం, దేవు వరలక్ష్మి, బచ్చల సుశీల, ముత్యాల రమణమ్మ, దొంతుకుర్తి ఆదిత్య, ఖండవల్లి శ్రీనివాసచార్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో నందికోళ్ల రమేష్, చోడిశెట్టి కాశీ, పోలిశెట్టి సతీష్, గొర్ల రాంబాబు, చోడిశెట్టి వీరబాబు, నందికోళ్ల అన్నవరం, స్వామి నాయుడు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భాస్కర్ తదితరులు

డిగ్రీ కాలేజీ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి -కొవ్వూరు

కొవ్వూరు డిగ్రీ కళాశాల నిర్మాణానికి నిధులు కేటాయించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు వై.భాస్కర్ డిమాండ్ చేశారు. గురువారం కొవ్వూరు డిగ్రీ కళాశాల వద్ద నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న 'చలో కలెక్టరేట్'ను నిర్వహిస్తున్నామని తెలిపారు. దీన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కొవ్వూరు డిగ్రీ కాలేజీలో తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడు తున్నారన్నారు. డిగ్రీ కళాశాలకు కేటాయించిన స్థలంలో కళాశాల నూతన భవనాలు నిర్మించాలన్నారు. అద్దె భవనాల్లోని హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలన్నారు. పెండింగ్ రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే ఇవ్వాలన్నారు. కళాశాలల్లో అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా 'చలో కలెక్టరేట్' పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయక కార్యదర్శి కె.జ్యోతిర్మయి, కార్తీక్, సంతోసి, మధు ప్రియ, విజయ్, చరణ్, లోహిత్, వినోద్ కుమార్, సునీల్, రేష్మ తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో టిబి ముక్త్ భారత్ అభియాన్

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కొత్తపల్లి గ్రామంలో గురువారం ఇంటెన్సిఫైడ్ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదర్శ ఫార్మసీ కాళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ నిఖిత మాట్లాడారు. క్షయ పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. టిబి నిర్మూలనలో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ఈ మేరకు ప్రతిజ్ఞ చేయించారు. ఆర్థిక స్థోమత కలిగిన వారు నిక్షయ్ మిత్రగా చేరి టిబి బాధితులను దత్తత తీసుకుని పోషకాహారం అందించి చేయూతనివ్వాలని కోరారు. దగ్గు, ఇతర టిబి లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వారికీ అవగాహన కల్పించి పరీక్షలు చేయించేలా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో 108 మందిని పరీక్షించారు. వారిలో 31 మంది నుంచి కళ్లీ పరీక్షకు శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శ్రీను, సిహెచ్‌ఒ వినోళ్య, ఎఎన్‌ఎం నాగలక్ష్మి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

క్రీడాపోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - బిక్కవోలు

మండలంలోని పందలపాక శ్రీ పడాల పెద పుల్లారెడ్డి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంటర్నల్ క్రీడా పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. వ్యాయాముపాధ్యాయులు ద్వారంపూడి యువరాజారెడ్డి పర్యవేక్షణలో పోటీలను నిర్వహిస్తున్నామని హెచ్‌ఎం చిర్ల శ్రీనివాసరెడ్డి తెలిపారు. ముఖ్యఅతిథిగా పాఠశాల అభివృద్ధి కమిటీ అధ్యక్షులు కోనాల సత్తిరాజు పాల్గొన్నారు. బాలుర కబడ్డీ పోటీలను ప్రారంభించి మాట్లాడారు. ఆగస్టు 29 క్రీడా దినోత్సవం రోజున ఇంట్రామోరల్స్ విజేతలకు బహుమతులు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి- తాళ్లరేవు

లంకగ్రామాల ప్రజలతో మాట్లాడుతున్న తహశీల్దారు

గోదావరి నదికి రెండో ప్రమాద హెచ్చరిక జారీ చేసిన నేపథ్యంలో లంక గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దారు పితాని త్రినాథరావు అన్నారు. ఈ మేరకు మండలంలో గోదావరి నదీ పరీవాహక ప్రాంతాలైన పిల్లంక, కొత్తలంక, ఇంజరం పరదేశమ్మ ఆలయ ప్రాంతాలను మండల అధికారుల బృందం పరిశీలించింది. ఇంజరంలోని అరటికాయలంక స్లూయిస్ గేట్లు ముందస్తుగా మూసివేశారు. డిసి చైర్మన్ వేగేశ్న భాస్కరరాజు, ఆకెళ్ల నాగేశ్వరరావు, ఎంపిడిఒ సత్యనారాయణ, ఎఇ సుకీర్తి, ఆర్ఐ రామకృష్ణ ఉన్నారు.

IN THE COURT OF THE VIII ADDITIONAL DISTRICT JUDGE, EAST GODAVARI, RAJAMAHENDRAVARAM
(In the matter of Minors 1) Chindram Manohar Varma aged 7 years and 2) Chindram Nihaswi, aged 3 years.)
GUARDIAN O.P.NO.82 OF 2025
Between:-
Chindram Sridevi. ...Petitioner
AND
None ...Respondents
Where as the petitioner filed the above petition under Section 29 of the Guardian and Wards Act, seeking permission to sell the minors 1/12th undivided and unspecified interest each in the petition schedule property at not less than Rs.17,20,000/- per acre and to deposit the proceeds of the minors in any Nationalized Bank in the shape of Fixed Deposit or in any manner which the Hon ble Court may direct.Hence, Persons having objection for grant of such relief may state their objections in writing before the Hon'ble VIII Additional District Judge's Court, East Godavari, Rajamahendravaram at 10.30 A.M. on 19-09-2025.
PETITION SCHEDULE
East Godavari District, Korukonda Sub Registry, Korukonda Mandal, Burugupudi village:
Item-1:-L.P.No. 1852 Corresponding to previous S.No. 464/2C, an extent of Ac.1.0930 bounded by.
East: Property of Kukkala Raju.
South: Property of Bade Annapurna.
West: Property of Bheri Narasimhulu and others.
North: Pushkar canal.
Item-2. L.P.No.1855 corresponding to previous S.No.464/2A of an extent of Ac.0.1830 bounded by.
East : Land of Kukkala Raju
South : Pushkar Canal.
West : Property of Bheri Narasimhulu
Nortth: Road
Ch.Prabhakar Rao
Advocate for Petitioner
Rajamahendravaram rajamahendravaram
Date. 21-08-2025 Ph.08832444780

డాక్యుమెంట్స్ పడిపోయినవి
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం సామంతకుర్రు ఎస్ పల్లిపాలెం గ్రామానికి చెందిన పశ్చిమాల లీలాప్రసాద్ S/o. వీరాస్వామి కు చెందిన సామంతకుర్రు రెవెన్యూలో 65 1/2 సెంట్లు జిరాయితీ పల్లం భూమి కలదు. డాక్యుమెంట్ నెంబర్ 23/2001న సర్వే నెంబర్ 6/3లో 4 1/2 సెంట్లు, 6/3C లో 30 సెంట్లు, 8/4లో 31 సెంట్లు మొత్తం 65 1/2 సెంట్లు,భూమికి సంబంధించిన డాక్యుమెంట్స్ పడిపోయినవి. ది.14-07-2025 తేదీన డాక్యుమెంట్స్ తీసుకుని ఇంటివద్ద నుండి గుడ్డివాని చింత వెళ్ళుతుండగా మార్గం మధ్యలో పడిపోయినవి. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.
పశ్చిమాల లీలాప్రసాద్, S/o. వీరాస్వామి, సామంతకుర్రు, ఎస్.పల్లిపాలెం అల్లవరం మండలం, సెల్.9963465230

పాస్‌పోర్ట్ పడిపోయినది
గిడ్ల విజయలక్ష్మి, భర్త వీర వెంకట సత్యనారాయణ, కొమానపల్లి పంచాయతీ, ముమ్మిడివరం వాసిని. ది02-08-2025న నేను నా పాస్‌పోర్ట్ నెం.ఎల్ 9997494 గల పాస్ పోర్ట్ ను మరియు బెహరైన్ కు చెందిన ఒరిజినల్ వైట్ టెంపరరీ పాస్‌పోర్ట్ నెం.ఎక్స్0635898 ఈసినెం.బిఎ ఐఈసి 5552971125 జిరాక్స్ నిమిత్తం ఇంటి నుండి ముమ్మిడివరం హైస్కూల్ సెంటర్ కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ వైట్ టెంపరరీ పాస్ పోర్ట్ పడి పోయినది. వెంటనే ఒరిజినల్ పాస్ పోర్ట్ కోసం వెతకగా దొరకలేదు. నా పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయ గలరని కోరిప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.
గిడ్ల విజయ లక్ష్మి
భర్త వీర వెంకట సత్యనారాయణ, డోర్ నెం.4-147, మెయిన్ రోడ్,కొమానపల్లి,ముమ్మిడివరం మండలం, డా. బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, సెల్ నెం.63091 69305.

దస్తావేజులు పడిపోయినవి
పెద్దాపురం పట్టణం మంగళవారపు పేటకు చెందిన రాసంశెట్టి రామకృష్ణ పరమహంస S/o.లేటు రాసంశెట్టిసూర్యనారాయణ మూర్తి తెలియజేయునది ఏమనగా నాకు సామర్లకోట మండలం జల్లూరు గ్రామానికి చెందిన సర్వేనెంబర్ 131-7A-3 మరియు131-7A-4లలో రెండు ఎకరాలు భూమి కలదు. ఈ భూమికి సంబంధించిన దస్తావేజు నెంబర్ 1067-1978, మరియు పెద్దాపురం పట్టణము మంగళవారం పేట రెవెన్యూ వార్డ్ నెంబర్ 11,చెందిన డోర్ నెంబర్ 15-10-3, ఎసెస్‌మెంట్ నెంబర్1062004631 ఇంటికి సంబంధించిన దస్తావేజులు తీసుకుని పెద్దాపురం నుండి కాకినాడకు బస్సులో ప్రయాణం చేస్తుండగా పడిపోయినవి. ఈ డాక్యుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల ఈ కింది అడ్రస్ కు తెలియజేయ వలసిందిగా కోరుతున్నాను.
రాసంశెట్టి రామకృష్ణ పరమహంస
మంగళవారం పేట పెద్దాపురం- కాకినాడ జిల్లా సెల్- 9342446528

గిరిజన విజ్ఞానాన్ని పరిరక్షించుకుందాం : విసి

ప్రజాశక్తి రాజానగరం

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న విసి ప్రసన్నశ్రీ

గిరిజన విజానాన్ని పరిరక్షించి, భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందని విసి ఎస్.ప్రసన్నశ్రీ అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 'గిరిజన ప్రాచీన విజ్ఞాన పరిరక్షణ-భవిష్యత్ తరాలు' అనే అంశంపై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సును గురువారం విసి ప్రసన్నశ్రీ, రిజిస్ట్రార్ కెవి.స్వామి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ గతాన్ని కాపాడుకోవడం ద్వారా భవిష్యత్తు శక్తివంతంగా మారుతుందన్నారు. సమకాలీన సమాజంలో గిరిజన విజ్ఞాన వ్యవస్థలపై దృష్టి సారించడానికి ఈ అంతర్జాతీయ సదస్సు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. విజ్ఞాన సంపదను డాక్యుమెంటేషన్, డిజిటలైజేషన్ చేయాలన్నారు. ప్రధాన అంశాలను వ్యవసాయం, పర్యావరణ శాస్త్రం, వైద్యం, నిర్వహణ ఇంజినీరింగ్ పాఠ్యాంశాల్లో చేర్చాలని, వాటిపై పరిశోధనలు జరగాలన్నారు. అనంతరం రిజిస్ట్రార్ స్వామి, ఆచార్య వి.సుబ్రహ్మణ్యం మాట్లాడారు. గిరిజనుల పద్ధతులు ప్రయోజకరమైనవిగా మార్చుకొని భవిష్యత్ తరాలకు తీసుకువెళ్లాలని చెప్పారు. డాక్టర్ ఎన్.వి.ఎస్. సూర్యనారాయణ మాట్లాడుతూ గిరిజనులు వైజ్ఞానికంగా ఎంతో విజ్ఞానాన్ని కలిగి ఉన్నారని, గిరిజన వైద్యవిధానం ఆహార తయారీ విత్తనాల సంరక్షణ మొదలైన అంశాల్లో మంచి పద్ధతులు పాటిస్తున్నారని తెలిపారు. డాక్టర్ ఇ.అశోక్ కుమార్ మాట్లాడుతూ ఇటువంటి మంచి అంశాలపై సదస్సు నిర్వహించిన నన్నయ విశ్వవిద్యాలయానికి అభినందనలు తెలిపారు. ఈ సదస్సు ద్వారా గిరిజన జీవన విధానం సమాజానికి చేరువవుతుందని అన్నారు. సదస్సులో ఆవరణలో నేషనల్ కమిషన్ ఫర్ షెడ్యూల్ ట్రైబ్స్ న్యూఢిల్లీ ముద్రించిన గిరిజన స్వాతంత్ర్య సమరయోధులు గిరిజన హక్కుల చిత్రపటాలను ఆంధ్ర వనవాసి కళ్యాణాశ్రమ సహకారంతో ప్రదర్శన కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. రాజమహేంద్రవరం ట్రైనింగ్ కాలేజ్ విద్యార్థులు ప్రదర్శించిన గిరిజన సాంస్కృతిక నత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సదస్సులో చైర్మన్ ఆచార్య కె.సుబ్బారావు, డాక్టర్ ఎన్‌విఎస్.సూర్యనారాయణ, సదస్సు చైర్మన్ ఆచార్య కె.సుబ్బారావు, కన్వీనర్ డా.ఆర్.ఎస్.వరహాలు దొర, ప్రిన్సిపల్ కె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు రాజమహేంద్రవరం,
Creditor I.P.No.19/2025
Between:-
Samudrala Veera Venkata Satyanarayana ...Petitioner
And
1. Pachipulusu Rambabu, so of Bala Subbayya, aged 50 years, Business, D.No.5-50/A, RAJANAGARAM Village and Mandal, E.G.Dt.,
2. Samudrala Venkateswara Rao, son of Ramayya, aged 76 years, D.No.5-50, E.G.Dt., RAJANAGARAM village and Mandal,
3. Pachipulusu Govinda Rao, son of Bala Subbayya, aged 54 years, D.No.5-65, RAJANAGARAM village and Mandal, E.G.Dt.,
4. Pachipulusu Veera Venkateswara Rao, Bala Subbayya, D.No.5-65, RAJANAGARAM village and aged 47 years, Mandal, E.G.Dt.,
5. Atmakuri Dhanalakshmi, wife of Seshayya, aged 52 years, D.No.8-31, Main Road, RYALI Village, Atreyapuram Mandal, Dr.B.R. Ambedkar Konaseema District. ...1,2,3,4,5,Respondents
పై గ్రంథములో 1వ ప్రతివాది,మరియు 3నుండి 5 ప్రతివాదులు 2వ ప్రతివాదికి రాయించి ఇచ్చిన రిజిష్టర్డ్ క్రియదస్తావేజు నెం.2356/2025 ది.19-03-2025 SRO రాజానగరం సబ్ రిజిస్ట్రారులో రిజిష్టరు కాబడిన సదరు దస్తావేజు చెల్లదని మరియు 1వ ప్రతివాదిని ఇన్సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటిషనర్ పై కోర్టులో గ్రంథము దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైన పై గ్రంథములో అభ్యంతరములు ఉన్న ఎడల ది.29-08-2025 తేదీన పై కోర్టు వారి ఎదుట ఉదయం 10.30గం॥లకు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని హాజరై తమ ఆక్షేపణలు తెలియజేసుకోవలెను. లేనిచో కోర్టు చట్ట ప్రకారం తదుపరి చర్యలు తీసుకొందురు.
(By Order of Court)
G.V.V.Satyanarayana
Advocate
Rajahmundry Rajahmundry
20-08-2025. Cell.9441814314

ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి కోర్ట్ (జూనియర్ డివిజన్),నిడదవోలు
E.P.No10/2024
O.S.No.159/2021
కొట్టి మురళీధరరావు ... డిక్రి హోల్డర్(D.H.R.)
వర్సస్
ఉక్కుసూరి వీర వెంకట సత్యనారాయణ ...జడ్జ్‌మెంట్ డెబ్టర్(J.D.R.)
To.
ఉక్కుసూరి వీర వెంకట సత్యనారాయణS/o వీర రాఘవరావు, హిందూ, వయస్సు 38 సంవత్సరాలు, వృత్తి: ఎలక్ట్రిషియన్, విజ్జేశ్వరం గ్రామం, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
నోటీసు
పైన పేర్కొన్న O.S.నెం.159/2021లో డిక్రీ జారీ అయి, డిక్రీ అమలు కొరకు డిక్రీ హోల్డర్ ఈ E.P. నెం.10/2024 ను దాఖలు చేయబడి ఉండి, మీకు పోస్ట్ ద్వారా, శ్రీ కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూరకంగా నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు ఆదేశమునుబట్టి, మీకు యీ పేపర్ ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీ చేయబడుచున్నది. మీరు గౌరవనీయ న్యాయస్థానం ముందు 28-08-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు కావలసినది. హాజరుకాకపోతే, ఈ విషయము మీ గైర్హాజరీలోనే మీకు పరోక్షంగా కేసు నిర్ణయించబడును.
MD.మహేబాబ్
నిడదవోలు అడ్వకేట్
22-08-2025 డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

ప్రజాశక్తి-నల్లజర్ల

మండలంలోని ఎనిమిది గ్రామాల్లో 18 మంది అనారోగ్య బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుంచి మంజూరై రూ.13,93,602 విలువ చేసే చెక్కులను టిడిపి మండల అధ్యక్షులు తాతిన సత్యనారాయణ, నాయకులు పసుమర్తి రతీష్ చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డ్రోన్ సాయంతో కషాయాల పిచికారీ

ప్రజాశక్తి - పెరవలి

డ్రోన్ సాయంతో వరి పంటపై సేంద్రియ కషాయాలను పిచికారీ చేశామని జిల్లా ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ రామకృష్ణ తెలిపారు. ప్రకృతి వ్యవసాయంపై రైతులు ఎంతగానో మొగ్గుచూపుతున్నారని తెలిపారు. కోడిగుడ్డు, నిమ్మరసం, చేప బెల్లం, వేప గింజల, ఇంగువ ద్రావణాలను పిచికారీ చేశామన్నారు. దీని వల్ల రసం పీల్చే పురుగు, కాండం తొలిచే పురుగు, పచ్చ పురుగులను నియంత్రించొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ స్వాతిముత్యం సత్యనారాయణ, దీప్తి, మనోరంజిని రైతులు తదితరులు పాల్గొన్నారు

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - నిడదవోలు

పట్టణంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ అధికారి ఎన్. నారాయణ అప్పారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్షిక మరమ్మతుల నిమిత్తం 11కెవి నిడదవోలు టౌన్ -1,2 మరియు 11కెవి నిడదవోలు టౌన్ -3,11 కెవి నందిన ఫీడర్, 11కెవి బ్రాహ్మణగూడెం, 11కెవి ధారవరం, 11కెవి తిమ్మారాజుపాలెం ఫీడర్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఆయా ఫీడర్ల పరిధిలో గ్రామస్తులు గుర్తించి తమకు సహకరించాలని ఆయన కోరారు.

కులధ్రువీకరణ పత్రం ఇవ్వాలని వినతి

పెరవలి : తమ పిల్లలు చదువుకునేందుకు, ఇతర అవరాల నిమిత్తం తమకు కులధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలంటూ పెరవలికి చెందిన బేడ బుగడ జంగాల నాయకులు గురువారం తహశీల్దార్ కె.నిరంజన్‌కు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ కుల ధ్రువీకరణ పత్రం ఇవ్వకపోవడంతో తమ పిల్లల భవిష్యత్త ఆగమ్య గోచరంగా మారిందన్నారు. మరోపక్క ఉద్యోగాలు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ప్రస్తుతం 110 కుటుంబాలు ఉన్నాయన్నారు. 2023 నుంచి ఆన్‌లైన్‌లో బేడా బుడగ జంగాలు లేరని తొలగించారన్నారు. ఆన్‌లైన్‌లో లేకపోవడంతో తమకు సర్టిఫికెట్ ఇవ్వట్లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం జిల్లా ఉపాధ్యక్షులు పేర్ల నాగులు, ఇంగువ సుబ్రహ్మణ్యం, పేర్ల సత్యనారాయణ, గోటూరి కొండయ్య, టేకు పోశయ్య, నరసయ్య, నీరుకొండ కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

రంగంపేటలో డిగ్రీ కళాశాల నిర్మించాలి

రంగంపేట : రంగంపేటలో డిగ్రీ కళాశాలను నిర్మించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 25న చేపట్టే చలో కలెక్టరేట్ పోస్టర్‌ను గురువారం రంగంపేట కళాశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ కళాశాల అధ్యక్ష, కార్యదర్శులు జి.దివ్య, టి.పవన్‌కుమార్ మాట్లాడారు. రంగంపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని, మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్‌కు సొంత భవనాలు నిర్మించాలని, జిఒ 77 రద్దు చేసి పీజీ విద్యార్థులకూ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అమలు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న అధ్యాపక, ఇతర పోస్టులను భర్తీ చేయాలన్నారు. ఎయిడెడ్ జూనియర్ కళాశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకాలను అమలు చేయాలన్నారు. ఈ డిమాండ్ల సాధన కోసం చేపట్టే చలో కలెక్టరేట్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హేమ కిరణ్, మణికంఠ, రాజా, సాయి వెంకట్, కావ్య, చక్రవేణి తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE
I, VADAPARTHI SATHYA (Old Name), W/O.VEERABHADRA RAO, D.No.18-7-46, Samalkota, Kakinada District, Andhra Pradesh -533440. I have changing my name from **VADAPARTHI SATHYA (Old Name)**, to **VADAPARTHI SATYA (New Name).** Hence forth I am being called as VADAPARTHI SATYA For all purpose.

అదనపు సివిల్ జడ్జి కోర్ట్ (జూనియర్ డివిజన్),నిడదవోలు
E.P.No.6/2025
O.S.No.53/2024
పల్లి వీర రాఘవులు ...డిక్రీహోల్డర్(D.H.R)
వర్సస్
దార్ల కోట సత్తిబాబు ...జడ్జ్‌మెంట్ డెబ్టర్(J.D.R.)
To.
దార్ల కోట సత్తిబాబు S/o రామారావు, హిందూ, వయస్సు 43 సంవత్సరాలు, వృత్తి: బిజినెస్, ఇంటి. నెం.3-2A-16, పంగిడి రోడ్, నిడదవోలు, నిడదవోలు మండలం, తూర్పు గోదావరి జిల్లా.
నోటీసు
పైన పేర్కొన్న O.S.నెం.53/2024 లో డిక్రీ జారీ అయి, డిక్రీ అమలు కొరకు డిక్రీ హోల్డర్ ఈ E.P.నెం.6/2025 ను దాఖలు చేయబడి ఉండి, మీకు పోస్ట్ ద్వారా, శ్రీ కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూరకంగా నోటీసు అందుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు ఆదేశమునుబట్టి, మీకు యీ పేపర్ ప్రచురణ ద్వారా ఈ నోటీసు జారీ చేయబడుచున్నది. మీరు గౌరవనీయ న్యాయస్థానం ముందు 25-08-2025 తేదీన ఉదయం 10.30 గంటలకు స్వయంగా గాని, వకీలు ద్వారా హాజరు కావలసినది. హాజరుకాకపోతే, ఈ విషయము మీ గైర్హాజరీలోనే మీకు పరోక్షంగా కేసు నిర్ణయించబడును.
MD.మహేబాబ్
నిడదవోలు అడ్వకేట్
22-08-2025 డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది

రత్నగిరిపై మాజీ మంత్రి రోజా

శంఖవరం : అన్నవరం సత్యనారాయణ స్వామి ఆలయంలో మాజీ మంత్రి రోజా, ఎంఎల్‌సి వరుదు కల్యాణి గురువారం పూజలు చేశారు. వీరికి దేవస్థానం అధికారులు ఆలయ లాంచనాలతో స్వాగతం పలికారు.

పంటల బీమా గడువు పెంపు

కాజులూరు : పంటల బీమా గడువు పొడిగించినట్లు వ్యవసాయ అధికారి వి.అశోక్ తెలిపారు. పంటల బీమా గడువు ఈ నెల 15 వరకూ ఉందన్నారు. చాలామంది రైతులు బీమా ప్రీమియం చెల్లించేందుకు సహకార సంఘాలు ఈ సేవ కేంద్రం వద్దకు వెళ్లినప్పటికీ సాంకేతిక కారణాలతో ప్రీమియం చెల్లించలేకపోయారన్నారు.

MISSING LINK DOCUMENT
My Client Juthiga Satyavathi, W/o. Juthiga Naga Raju, D.No. 4-42, Chagallu, Chagallu Mandal, E.G.Dist., My client lost his **Original Link Document on 08-08-2025, i.e., Registered Link Document No. 1267/2007, SRO, Kovvuru** at Chagallu Main Road, when my client went to taking Xerox copies the said document, was falling down, I, therefore request the public to intimate the same to the below address.
NUKAVARAPU RAVI BABU
Advocate, Flat No. 101 Sri Lakshmi Durga Apartments, Opp. BSNL Office, Kovvuru E.G.Dt., Cell: 9908259687

IN THE HON'BLE COURT OF THE X ADDL. DISTRICT JUDGE cum M.A.C.T. AT: ANAKAPALLI
M.O.P. 24/2025
Between:
Kolli Rajesh ...Petitioner
And:
Sri Gogulamatam Nanaji & 2 others ...Respondents
NOTICE
To,
Respondent No.1:
Sri Gogulamatam Nanaji,
S/o. Appa Rao, Hindu, aged 33 years, R/at D.No.1-13, Main Road, Surampalem Village, Rajavommangi Mandal, East Godavari District.
Please take notice that the above named petitioner herein has filed the above M.O.P. against you and other respondents for claiming compensation and the matter stands posted to **02-09-2025** for your appearance on that day at **10:30 A.M.** you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.
(By Order of the Hon'ble Court)
B. RAMA GOPALA RAJU, CH. GEETHA,
Advocates
Narsipatnam, Anakapalli District.

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. 376 of 2020 in A.C.No.592 of 2013
Between:
M/s.Sriram Transport Finance Company Limited, Kakinada Branch-3, rep.by its Senior Executive and G.P.A. Holder
B.Govinda Rao ... DHr.
and
JDR: M.Sarada Devi and another
W/o.Venkata Reddy, D.No.60-1-9, Jagannaickpur, Kakinada
పై నెంబరు గల అమలు గ్రంధములో 1వ **JDR** అయిన మీకు శ్రీ కోర్టు వారు **Order 21 R 64 & 66 CPC** ద్వారా ఎన్నిసార్లు సేల్ నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**26-08-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.రమాకాంత్, అడ్వకేట్,
డోర్ నెం.64-1ఏ-14, రాజానగర్ కాలనీ, S.అచ్యుతాపురం, కాకినాడ. సెల్: 98492 15992

IN THE COURT OF THE VI ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P. 339 of 2024 in A.C.No.355 of 2014
Between:
M/s.Sriram Transport Finance Company Limited, Kakinada Branch-3, rep.by its Senior Executive and G.P.A. Holder
Manda Bhadra Rao ... DHr.
and
Bavisetty Krishna Veni and another ....JDRs
JDR 2: Bavisetty Venkateswara Rao
S/o.Veerraju, D.No.4-88, Panduru, Kakinada
పై నెంబరు గల అమలు గ్రంధములో 2వ **JDR** అయిన మీకు శ్రీ కోర్టు వారు **Order 21 Rule 22 CPC** ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం ది.**15-09-2025** తేదీకి వాయిదా వేసి యున్నారు. కావున మీరు ఆ రోజు ఉదయం 10.30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల పై అమలు గ్రంధము మీ పరోక్షమున తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
P.రమాకాంత్, అడ్వకేట్,
డోర్ నెం.64-1ఏ-14, రాజానగర్ కాలనీ, S.అచ్యుతాపురం, కాకినాడ. సెల్: 98492 15992

మార్కులలిస్టు పడిపోయినది
తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం నిడదవోలు గ్రామానికి చెందిన **కొల్లి సౌమ్య (KOLLI SOUMYA)** తండ్రి, **కొల్లి నాగభూషణం (KOLLI NAGA BHUSHANAM)** అను నేను నా యొక్క 10వ తరగతి మార్కులలిస్టును ఫోటోకాపీ తీసుకొనుటకు జిరాక్స్ సెంటర్‌కు వెలుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. **10th Marksheet Reg.No.1530119291** కలదు. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్‌కు, ఫోన్ నెంబరుకు తెలుపగలరు.
కొల్లి.సౌమ్య
తండ్రి, నాగభూషణం డోర్.నెం.10-11-13/1, బస్‌స్టాండ్ రోడ్ నిడదవోలు, తూర్పుగోదావరి జిల్లా,ఆంధ్రప్రదేశ్ సెల్.9154357607